3వ పాఠం జూలై 10-16

# విశ్రమించుటకు మనమెందుకు తిరస్కరిస్తున్నాము

సబ్బాతు మధ్యాహ్నము జూలై 10

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మత్తయి 10:34-39; లూకా 12:13-21; 22:14-30; మత్తయి 23:1-13; యోహాను 14:1-6.**

**కంఠతవచనం : "ఏలయనగా మత్సరమును, వివాదమును ఎక్కడ వుండునో అక్కడ అల్లరియు, ప్రతి నీచ కార్యమును ఉండును" (యాకోబు 3:16).**

యాస్పెన్ వృక్షాలు చాలా అందముగా ఉంటాయి. ఆ వృక్షాలు 45–90 అడుగులు (15–30 మీటర్లు) ఎత్తు వరకు ఎదుగును. అవి చల్లని ప్రదేశాలలో చాలా ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. యాస్పెన్ చెట్ల నుండి లభించే చెక్క ఇంటి సామానులు, అగ్గిపుల్లలు, మరియు కాగితము తయారు చేయుటకు ఎంతగానో ఉపయోగపడుతుంది. లేత చెట్ల బెరడు దుప్పి మరియు కొన్ని ఇతర జంతువులు ఆహారంగా తింటాయి. శీతాకాలంలో ఆ చెట్టు బెరడు జంతువులకు మంచి ఆహారము.

వృక్ష జాతిలో యాస్పెన్ వృక్షాలకు బలమైన వేరులు వ్యవస్థ ఉంది. అవి భూమి క్రింద అన్ని వైపుల పెరుగుతూ విస్తరిస్తాయి. చాలా పెద్ద విస్తీర్ణములో ఆ వృక్షము యొక్క వేర్లు వ్యాప్తి చెందును. ఒక్కొక్క వృక్షము సుమారు 150 సం॥లు జీవిస్తుంది. అయితే భూమిక్రిందనున్న దాని వేరులు మాత్రము కొన్ని వేల సంవత్సరాలు సజీవముగానే ఉంటాయి.

ఈ వారము మన అధ్యయనములో యేసునందు మనము విశ్రమించకపోవడానికి గల కారణములను లేక మూలములను గూర్చి తెలుసుకొనబోవుచున్నాము. విశ్రాంతిని కనుగొనకుండా మనలను అనేకమైన విషయాలు ఆటంకపరుస్తాయి. వాటిలో కొన్నింటిని గూర్చి సులభంగానే ఊహించి తెలుసుకొనవచ్చును. కాని కొన్ని విషయాలు లోతుగా నాటుకొని పోయిన యాస్పెన్ వేరుల వలె కంటికి కనబడవు లేక అంత సులభంగా అర్థము చేసుకొనలేకపోవచ్చును. మన రక్షకుని యొద్ద నుండి మనలను వేరు చేసే మన భావాలు మన ప్రవర్తన మన స్పృహలో లేకపోవచ్చును.

ఆదివారం జూలై 11

## యేసు మనలను వేరు చేస్తున్నాడు (మత్తయి 10:34-39)

పోట్లాడడం, వాదించడం వంటి విషయాలంటే మనలో బహు కొద్దిమంది మాత్రమే

సంతోషించగలరు. మనకు శాంతి సమాధానము కావాలి. మనము పని చేయు స్థలాలలోను, ఎదురయ్యే సమస్యలు ఎట్లా పరిష్కరించుకోవాలో అనే విషయాలను ఏడవదిన సంఘస్తులుగా కొన్ని తర్ఫీదు శిబిరాలు ఏర్పాటు చేసి బోధిస్తూ ఉంటారు.

మత్తయి 10:34-39 చదువుడి. "ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు" అని యేసు పలికిన ఈ మాటలలో గల భావము ఏమైయున్నది? (యెషయా 9:6).

యేసు పలికిన ఈ మాటలు మనలను ఆశ్చర్యపరచుచున్నవి. యేసు రక్షకుడైయున్నాడు. ఈ భూమి మీదకు నిస్సహాయకుడైన ఒక బాలుడుగా అవతరించెను. తన చుట్టూ అంగరక్షకులను నియమించుకొని బలమైన రాజుగా పరిపాలించే వానిగా ఆయన రాలేదు. యేసు తన పొరుగు వారికి మరియు తన శత్రువులకు ప్రేమను గురించి బోధించాడు. ఆయన తనను వెంబడించే వారి మధ్య వేర్పాటును తీసుకొని వస్తానని ప్రకటించుట అందరిని ఆశ్చర్యపర్చింది.

మనము యేసుకు విధేయులమై యుండాలనే అంశమును గూర్చి మత్తయి 10:35-39 మాట్లాడుచున్నది. యేసు తనను వెంబడించే వారికి మీకా 7:6లో ఉన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాడు. శాశ్వతముగా వారి జీవితాలలో మార్పును ప్రోత్సహించే తీర్మానములను తీసుకోమని ఆయన వారిని హెచ్చరిస్తున్నాడు. అవును కుమారుడు తల్లిదండ్రులను ప్రేమించాలి. సీనాయి పర్వతము యొద్ద మోషేకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రమంతటిలో ప్రేమ ఒక భాగమైయుంది. అయితే దేవునికన్నా మన తల్లిదండ్రులను ఎక్కువ ప్రేమిస్తే ఏమవుతుంది? ఇదొక కష్టమైన తీర్మానమే అవుతుంది. తల్లిదండ్రులు కూడా దేవునికన్నా వారి పిల్లలను ఎక్కువగా ప్రేమిస్తే ఏమవుతుంది? ఈ బాంధవ్యాలన్నిటిలో యేసు మొదటి స్థానములో మన జీవితాలలో ఉండాలి. ఇక్కడ యేసు ఈ విషయాన్ని వివరిస్తున్నాడు.

మత్తయి 10:37, 38లో "నాకు పాత్రుడు కాదు" అనే మాటలను మూడుసార్లు యేసు ఉపయోగించాడు. ఈ మాటలు ఎంత మంచివారమని చూపుట లేదు గాని యేసులో మనకున్న స్నేహమును గూర్చి మాట్లాడుచున్నవి. అన్నిటికన్నా మించి యేసును ఉన్నత స్థానములో ఎన్నిక చేసుకుంటే అప్పుడు ఆయనకు పాత్రులముగా పరిగణింపబడుదుము. యేసును ఎంచుకున్నపుడు సిలువను ఎంచుకుంటున్నామని అర్థము.

"అన్నిటికన్నా ముఖ్యముగా యువకులు మత సంబంధమైన ఆత్మను కలిగి సిలువను చేత పట్టుకొని యేసును వెంబడించే వారైయుండాలి. యేసు యొక్క పరిశుద్ధ జీవితమును

వస్త్రమువలె మీరు ధరించుకొని ఆయన సేవలో ముందుకు నడవండి" -ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 5, పుట 87.

**సోమవారం** **జూలై 12**

## స్వార్థముతో నిండిన ఒక హృదయము (లూకా 12:13-21)

స్వప్రయోజన పరత్వము మనము సబ్బాతు మధ్యాహ్నము చదువుకున్న యాస్పెన్ వృక్షము వంటిది. 'పాపము' అని పేరు కలిగిన లోతైన వేరులు స్వప్రయోజనానికి ఉంటాయి. యేసునందు నిజమైన విశ్రాంతిని పొందకుండా పాపము మనకు అడ్డు తగులుకుంటుంది. స్వార్థమనే ఈ పాపమును మనము చాలా సులభముగా చూపించగలము. స్వాభావికముగా ఊపిరి పీల్చుకున్నట్లు అనేక మందికి స్వార్థముంటుంది.

**లూకా 12:13-21లో యేసు ఒక ఉపమానము చెప్పాడు. అందులో వున్న సమస్య ఏమిటి? భవిష్యత్తు కొరకు ప్రణాళికలు వేసుకోవడం స్వార్థం క్రిందకు వస్తుందా? అలా ప్రణాళికలు వేసుకోవడం స్వార్థం క్రిందకు లక్ష్యపెట్టుట లేదని అర్థమా? అది నిజము కానప్పుడు ఈ వాక్యాలలో దేనిని గూర్చి యేసు మనలను హెచ్చరిస్తున్నాడు?**

ఒక మనుష్యుడు తనకు సహాయము చేయమని యేసుని అడుగుతాడు. వారికున్న ఆస్తిలో తనకు చెందవలసిన భాగమును తన సహోదరుని యొద్ద నుండి ఇప్పించమని అతడు యేసును అడుగుచున్నాడు. వారికి ఒక న్యాయమూర్తిగా వ్యవహరించుటకు యేసు అంగీకరించలేదు. ఈ ఇద్దరు సహోదరుల హృదయాలలో లోతుగా పాతుకొనిపోయిన సమస్య ఏమిటంటే స్వార్థము.

**నీవు ఏయే విషయాలలో స్వార్థముగా ప్రవర్తించుచున్నావో ఒకసారి ఆలోచించి దేవునితో నీకున్న స్నేహ బంధము నీలో ఉన్న స్వార్థము వలన ఏవిధముగా చెడిపోయినది? నీ స్వార్థము వలన నీ భార్యతోను, నీ భర్తతోను నీ సంఘముతోను నీ పొరుగు వానితోను నీ స్నేహ బంధము ఏవిధంగా చెడిపోయినది? ఈ సమస్యకు ఫిలిప్పీ 2:5-8లో ఎట్టి జవాబును చూడగలవు?**

లూకా 12:13-21లో ఉన్న ఒక ధనవంతుడు కేవలం తన అవసరాలను మరియు తన కోరికలను గూర్చి మాత్రమే ఆలోచిస్తున్నాడు. ఈ జీవితములో ఏమి చేయాలని దేవుడు చెప్పాడో వాటిని అతడు పూర్తిగా మరచిపోయాడు. దేవుని రాజ్యము యొక్క నియమాలు ఏమిటి? ఫిలిప్పీ 2:5-8లో దేవుని రాజ్యము యొక్క నియమాలను గూర్చి పౌలు వివరించాడు. ఆ నియమాల వలననే యేసు సిలువ చెంతకు వెళ్ళాడు. మనము పొందవలసిన మరణమును ఆయన పొందాడు.

ఫిలిప్పి 2:5-8 ప్రేమ యొక్క నిజమైన భావమును మనకు చూపిస్తున్నవి. దేవుని యెడల మరియు ఇతరుల యెడల మనకుండవలసిన ప్రేమను బట్టి నిర్ణయాలు తీసుకొనవలసియున్నాము. ప్రేమ గనుక నిజమైన కారణము కాకపోయినచో పరలోకములో ధనము కూర్చుకొనుటకు బదులు ఈ లోకములోనే మన స్వార్థము కొరకు సంపదను సమకూర్చుకుంటాము.

**ధనమును ఎక్కువగా సంపాదించుకోవాలనే ఒక ఉచ్చులో మనమెందుకు సులభంగా చిక్కుకొందుము? బ్రతుకుటకు మనందరికి కొంత డబ్బు అవసరము మన అవసరాలకు సరిపడినంత ఉన్నా ఎందుకు ఇంకా అధికంగా కావాలనుకొందువు?**

మంగళవారం జూలై 13

## ఖ్యాతి మరియు అధికారము కొరకు బలమైన కోరిక కలిగి యుండుట

**(లూకా 22:14-20)**

నీవు ప్రోత్సహించబడి మరియు నిరీక్షణతో నింపబడి యుండాలని కోరుకొను చున్నావా? అయితే ఈ భూమి మీద యేసు జీవించి దేవుని కొరకు పని చేసిన చివరివారమును గూర్చి చదువుము. యేసును గూర్చిన ఈ వృత్తాంతములో విచారకరమైన విషయమేమిటంటే ఆయనను వెంబడించిన వారికి కూడా అంతా మంచి జరగలేదు. ఖ్యాతి మరియు పరిపాలించే అధికారము కావాలని వారి హృదయాలలో ఒక బలమైన కోరిక ఏర్పడినది. దేవుని రాజ్యములో వారు ప్రముఖులుగా గుర్తింపు పొందాలని ఆశించారు. ఈ విధమైన ఆలోచనలు వారిని అవివేకముగా ప్రవర్తించే విధంగా నడిపాయి.

**లూకా 22:14-30లో యేసుతో చేసిన భోజనము గురించి చదవండి. తమలో ఎవడు గొప్పవాడని వారు తలంచుచున్నట్లు గ్రహించిన యేసు ఏవిధంగా స్పందించాడు? శిష్యుల హృదయాల్లో ఉన్న సమస్య ఏమిటి?**

మాలో ఎవరు ఉత్తమమైనవాడు? ఎవరు ప్రముఖుడు అని యేసును అడుగుట ఇది మొదటిసారికాదు. ఆ కాలమున శిష్యులు యేసు నొద్దకు వచ్చి పరలోక రాజ్యములో ఎవరు గొప్పవాడని అడిగిరి (మత్త 18:1). యేసు ఆ ప్రశ్నకు సూటిగా జవాబివ్వకుండా వారికి ఒక పాఠము నేర్పించాలని తలంచాడు. ఆయన ఒక చిన్న బిడ్డను తన యొద్దకు పిలిచి "మీలో ఎవరైతే ఈ చిన్న బిడ్డ వలె తనను తాను తగ్గించుకుంటాడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు" అని చెప్పెను. (మత్తయి 18:3)

మన హృదయాలను మార్చుటకు దేవుని మనము అనుమతించాలి. లేనియెడల

మనము ఎన్నటికి యేసునందు విశ్రాంతిని పొందలేదు. మన మీద మనము ఆధారపడినపుడు మనము కోరుకున్న ప్రకారము మార్పు రాదు. అయితే యేసు మనకు ఒక నూతన హృదయమును అనుగ్రహించగలడు "ప్రతి విషయములోను మీరు నన్ను నమ్మండి. మరియు నా మీద ఆధారపడండి" అని యేసు తన శిష్యులకు చెప్పెను. దేవుని దృష్టిలో గొప్పవాడుగా ఉండాలనుకొనేవాడు తన కోరికలన్నిటిని విడిచి దేవుడు అతడిని ఏమి చేయమని ఆజ్ఞాపించెనో దానిని అతడు చేస్తాడు.

యేసుతో చివరి భోజనము చేయాలని కూర్చున్న శిష్యులు అప్పటికి ఆ గుణ పాఠమును నేర్చుకొనలేకపోయిరి. వారిలో వారు పోటీపడుతూ కలహించుకున్నారు. యేసుతో ఒక పరిపూర్ణమైన భోజనము చేసే అవకాశమును వారి ఆలోచనలతో పాడు చేసియున్నారు.

యేసుతో తన శిష్యులు కొంత కాలము కలిసి పనిచేసిన తరువాత ఇదంతయు సంభవించినది. ఇదొక విచారకరమైన ఉదాహరణగా నిలిచిపోయింది. అయినప్పటికి యేసు వారిని విడువలేదు. వారితో పని చేస్తూనే ఉన్నాడు.

**బుధవారం** **జూలై 14**

## ఒక అసత్యములో జీవించుట (మత్తయి 23:1-13)

కొందరు వేషధారులు వారు మంచివారు కాకపోయినను మంచి వారని ఇతరులు నమ్మాలని కోరుకుంటారు. వేషధారులు నకిలీ మనుష్యులు, అసత్యములోనే జీవిస్తారు. వారి రహస్య జీవితాలు బహిరంగ జీవితంలావుండవు. బహిరంగ రూపము రహస్యరూపము వేరువేరుగా ఉంటాయి. బహిరంగ రూపమును చూపి నిజముగా ఏమైయున్నారో అనే విషయములో ఉంటూ రహస్య జీవితములో జీవిస్తారు. 'వేషధారులు' అనే మాటను యేసు ఏడుసార్లు మత్తయి 23లో పలికాడు. యూదయ మత నాయకులకు వేషధారులని యేసు పేరు పెట్టెను (మత్తయి 13,14,15,23, 25,27,29) నూతన నిబంధన వృత్తాంతాలలో యేసు పాపులకు పాప క్షమాపణ అనుగ్రహించడమును గూర్చి చూస్తున్నాము. పాపులలో ఎక్కువ మంది వివాహమైన వారే గాని వారు తమ భార్యలను లేక భర్తలను మోసము చేస్తూనే ఉంటారు. అదే విధముగా పన్నులు వసూలు చేయువారు, డబ్బుల కొరకు వ్యభిచారము చేసే స్త్రీలు, నరహంతకులు ఆ పాపుల జాబితాలో ఉన్నవారే. యేసు వారికి తన కరుణను చూపారు. అయితే వేషధారుల యెడల ఎక్కువ కరుణను చూపలేదు (మత్తయి 6:2,5,16; 7:5; మత్త 15:7-9; 22:18 చూడుడి).

**మత్త 23:1-13లో వేషధారుల యొక్క ప్రవర్తనను గూర్చి యేసు చెప్పిన విషయాలు**

**ఒకసారి చదవండి. వారు చేసే నాలుగు దోషకార్యములు పేర్కొనుడి.**

యూదా మత నాయకులు 4 చెడ్డ కార్యాలు చేయుదురని యేసు చెప్పెను. వారికి పరిసయ్యులనే పేరుంది. ఆజ్ఞలను గైకొనే విషయములో పరిసయ్యులు చాలా ఖచ్చితంగా ఉంటారు. సద్దూకయ్యులు యూదా మతనాయకులలో మరొక వర్గము. వారిలో ఎక్కువ మంది ధనవంతులు మరియు అధికారము కలిగినవారు. సద్దూకయ్యులు గ్రీకు భాషను అనర్గళముగా మాట్లాడగలరు. గ్రీకు తత్వవేత్తల రచనలను గూర్చి తెలిసినవారు. భూమి మీదున్న జనులకు దేవుడు తీర్పు తీర్చునని నమ్మరు. నిత్య జీవముందని కూడా నమ్మరు. పరిసయ్యులు, సద్దూకయ్యులు కూడా వేషధారులే అని యేసు చెప్పెను.

సద్దూకయ్యులు, పరిసయ్యులు వేషధారులని ఎట్లు చెప్పగలవు. వారు చెప్పే విషయాలను చేయరు. ప్రజలు మతమును అనుసరించుటకు వీలు లేనంత కష్టతరంగా తయారు చేయుదురు. యూదయ మతము పేరున ప్రజలు ఖచ్చితముగా అనుసరించాలని చెప్పినవి పాటించరు. వారి మంచి ప్రవర్తనను బట్టి ప్రజలు గౌరవమును కోరుకుంటారు. మత నాయకుల యెడల యేసుకు కోపము వచ్చింది. అందుచేతనే వారిని వేషధారులని పిలిచాడు. అయితే వారి యెడల కూడా యేసు హృదయము ప్రేమతో నిండినది.

**వేషధారులుగా ఉండుటకు నీవొక మతనాయకుడవై యుండాలా? అవసరము లేదు. మనలో అట్టి చెడు ప్రవర్తన ఉంటే దానినెట్లు కనుగొందువు? అట్టి ప్రవర్తన మనలో నుండి ఎట్లు తీసివేసుకొనగలము?**

గురువారం **జూలై 15**

## యేసునందు విశ్రాంతిని కనుగొనుట (యోహాను 14:1-6)

మనము అలసిపోయి నిరుత్సాహములో ఉన్నపుడు యేసునందు విశ్రాంతిని కనుగొనుటకు ఏమి చేయగలము? భయపడకుండా ఎట్లు వుండగలము? వేర్పాటుకు, స్వార్థముతో నిండిన హృదయమునకు ప్రముఖముగా ఉండాలనే కోరిక, కీర్తి మరియు అధికారము కావాలనే కోరిక, అబద్ధముగా జీవించుట వంటి వాటికి వ్యతిరేకముగా చేయు మన పోరాటములో విజయము సాధించుటకు మనమేమి చేయాలి? (యోహాను 14:1–5 చదువుడి).

నిజమైన విశ్రాంతి ఎల్లపుడు యేసుతోనే ఆరంభమవుతుంది. యేసే మార్గము.

యేసే సత్యము మరియు యేసే జీవము. మనము వెళ్ళవలసిన సరియైన దిశ ఆయనకు తెలుసు. యేసే పది ఆజ్ఞలను ఇచ్చినవాడు. ఆయన శరీరమును సత్యము ధరించుకొన్నది. ఆయన ఆత్మ సర్వసత్యములోనికి మనలను నడిపించును (యోహాను 16:13). మీరు అలసిపోయి వ్యాధితో బాధపడుతూ నిరుత్సాహము చెందియున్నారా? యేసు ఏదో జీవము వంటివాడు కాదు. యేసే జీవమైయున్నాడు. అందుచేతనే మనకు జీవమును సమృద్ధిగా కలుగజేతునని ఆయన వాగ్దానము చేయుచున్నాడు. యేసుతో మనము శాశ్వత కాలము జీవించే వాగ్దానము కూడా అందులో ఇమిడియున్నది. అదే సమయములో ఇపుడు మనకు ఇక్కడే మంచి జీవితమును యేసుతో జీవించుటకు ఆయన వాగ్దానము చేయుచున్నాడు.

"మీ హృదయములను కలవరపడనియ్యకుడి" అని యేసు మనకు చెప్పుచున్నాడు. (యోహాను 14:1) ఈ మాటలు మనకు ఒక ఆహ్వానమైయున్నది. కృంగియున్న సమయములో మనము ఆయనను నమ్మమని ఆహ్వానిస్తున్నాడు. ఆయనే నిరీక్షణను కలుగజేయువాడు. మనము పాపానికి వ్యతిరేకముగా పోరాడునపుడు విజయము నిచ్చుటకు సహాయము చేస్తాడు. మన హృదయాలలో ప్రారంభించిన సత్క్రియను కొనసాగించువాడు ఆయనే (ఫిలిప్పీ 1:6). ఆయనే మనలను రక్షిస్తాడు.

జీవితములో కొన్నిసార్లు పరిస్థితులు అనుకూలముగా ఉండకపోవచ్చును. అయితే యేసు మన కొరకు స్థలమును సిద్ధపర్చుచున్నాడు. ఆ స్థలములో ఎన్నడూ అలసిపోము. నిరుత్సాహము చెందము. మంచి భవిష్యత్తును యేసు మనకు వాగ్దానము చేయుచున్నాడు. నీవు ఘోరమైన పాపివా? బలహీనుడవా? అయినను యేసు ఒక మంచి జీవితమును భవిష్యత్తు కొరకు వాగ్దానము చేయుచున్నాడు.

యిర్మియా 3:22 చదువుడి. ఏమి చేయమని దేవుడు మనలను అడుగుచున్నాడు. ఆయన చేయమని చెప్పిన పనిని చేసినప్పుడు ఆయన మనకేమి చేయును?

"నేనుండు స్థలములో మీరును ఉండులాగున నేను మరలా వచ్చి మిమ్ములను నా యొద్దకు తీసుకొని వెళ్ళుదును" అని యేసు వాగ్దానము చేస్తున్నాడు (యోహాను 14:3) ఈ వాగ్దానము ఎందుకంత విలువైనది? ఆయన యొక్క రెండవ రాకడ వాగ్దానము ఎందుకు ప్రాముఖ్యము?

**శుక్రవారం** **జూలై 16**

## అదనపు అధ్యయనము

"స్వార్థముతో నిండియున్న హృదయానికి పెరుగుదల ఉండదు. యేసును నీ స్వకీయ రక్షకునిగా అంగీకరించావా? అయితే నిన్ను గూర్చి నీవు మర్చిపో. ఇతరులకు

సహాయపడుటకు ప్రయత్నించు. యేసు ప్రేమను గూర్చి ప్రకటించు. నీ యెడల యేసు ఎంత ప్రేమ చూపించాడో ఇతరులకు ప్రకటించు. దేవుడు నిన్ను ఏమి చేయమని చెప్పెనో దానంతటిని నీవు చేసి చూపించు. నీ పొరుగు వారిని రక్షించుటకు చేయగలిగినంతా చేయి. అప్పుడు యేసు నిస్వార్ధమైన తన ఆత్మను నీకనుగ్రహించును. నీ విశ్వాసము అధికమగును. నీ ప్రేమను దేవుడు పరిపూర్ణమైనదిగా చేయును. అప్పుడు నీ సొంత జీవితములో యేసు యొక్క జీవితమును అంతకంతకు ఎక్కువ చూపించగలవు"- ఎలెన్ జి వైట్, క్రీస్తు యొక్క ఉపమాన పాఠములు పుటలు 67, 68.

సంఘ సభ్యుల మధ్య తలెత్తిన సమస్యలను ఏవిధముగా పరిష్కరించుకోవాలో ఎలెన్ జి వైట్ మనకు ఏ సలహానిస్తుంది?

సంఘ సభ్యుల మధ్య గంటల తరబడి మాట్లాడుకోవడము వలనను ఆ సంభాషణ సంఘ కాపరి వినుట వలనను అందరి సమయము వృధా అవుతుంది. అక్కడున్న సమస్య ఏమిటంటే దేవుని యొక్క ప్రేమ మరియు ఆయన యొక్క కరుణ సంఘ సభ్యుల హృదయాలలో సజీవముగా లేదు. స్వార్ధము మరియు గర్వముతో నిండిన వారి హృదయాలను ముందుగా ఖాళీ చేసుకోవాలి. అపుడు అనేక సమస్యలు కేవలం 5 ని॥లలో తీరిపోవును.-ఎలెన్ జి వైట్, ప్రథమ వ్రాతలు, పుట 119.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. స్వార్ధముతో నిండిన నీ హృదయములో నుండి వేటిని వెలుపల పెట్టాలో ఆలోచించండి. ఒకరికొకరు ఏవిధంగా సహాయపడగలరు?
2. మనము కొన్ని ప్రధానమైన విషయాలను చేయాలనుకొనుట తప్పు లేదు. జీవితంలో దేవుడు గొప్ప కార్యాలు చేయాలని కోరుకుంటున్నాడు. అలా జరిగినపుడు మనము స్వార్ధమునకు నడిపింపబడతామేమో ఆలోచించండి. అట్టి ప్రమాదము నుండి ఏవిధంగా తప్పించుకొనగలము?
3. మన హృదయాలలో ఉన్న చెడు విషయాలు ప్రజలకు కనబడకూడదని ప్రయత్నిస్తాము. మనము ప్రముఖుడుగా ఉండాలనే కోరికను దాచుకుంటాము. ఒక అబద్దముతో జీవిస్తున్నట్లు కనబడనీయము. మన సమస్యలకు మూలమైన ఈ ప్రవర్తనను ఏవిధంగా తీసివేసుకొనగలము?
4. రెండవ రాకడ లేనియెడల ఇక మనకుండే నిరీక్షణ ఏమిటి? వివరించుము.

❄❄❄